హైదరాబాద్ వార్త



# అతిగా సేవిస్తే అనారోగ్యమే..

## నగరంలో పెరుగుతున్న బీరు అమ్మకాలు ✪ వేసవి దృష్ట్యా మందుబాబులను హెచ్చరిస్తున్న డాక్టర్లు



హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: మద్యం ప్రియులకు బీరంటే చాలా మక్కువ. ఏమైనా బ్రాందీ విస్కీ తాగుతున్నామా బీరేకదా అని చాలా మంది సమర్థించుకుంటారు. కానీ బీరులోనూ ఆల్కాహాల్ ఉంటుంది. 650 మి.లీ బీరులో 5శాతం నుండి 7.5శాతం ఆల్కాహాల్ ఉంటుంది. కొంత మంది అయితే బీరుతాగితేనే ఏం కాదనే భావనతో పోటీపడీ మరి సీసాల మీద సీసాలు లాగిస్తుంటారు. కానీ తాగినఅలా నిత్యం బీర్లు సేవించడం వల్ల ఒంట్లో చేరిన కొవ్వు పొట్టలో నిల్వ ఉంటుంది. ఫలితంగా స్థూలకాయం వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రస్తుత వేసవి దృష్ట్యా కడుపు చల్లధనం కోసం బీరు తాగితే బేజారవుతారంటున్నారు.

**అధికంగా తాగితే అనారోగ్యమే..** మద్యం ప్రియులు క్రమం తప్పకుండా బీరు సేవిస్తే అనారోగ్యాల భారిన పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో.. బీరులో ఉండే ఆల్కాహాల్ అధికమైతే కాళ్లు చేతులు తిమ్మిర్లు రావడం, మొద్దుబారిపోవడం వంటివి జరుగుతాయి. దీని ప్రభావం మెదడుపై పడటం వల్ల ఆలోచన శక్తితగ్గిపోతుంది. కొన్నిసార్లు మెదడులో రక్తస్రావం జరిగే ప్రమాదం సైతం ఉంటుంది. బీర్ల మూలానా ఎక్కువ సార్లు మూత్రానికి వెళ్లవలసి వస్తుంది. దీనివల్ల శరీరంలోని సోడియం, పొటాషియం బయటికి పోతాయి. ఫలితంగా తీవ్రమై హైడ్రెషన్‌కు దారితీసే ప్రమాదం ఉంటుంది. రోజుకు 90మి.లీ కంటే ఎక్కువగా ఆల్కాహాల్ తీసుకుంటే కాలేయంపై నేరుగా ప్రభావం చూపుతుందని వైద్యులు పేర్కొన్నారు.

**రోజురోజుకు పెరుగుతున్న అమ్మకాలు..** వేసవి కాలం దృష్ట్యా చల్లధనాన్ని కోరుకునే మద్యం ప్రియులు బీర్లపై ఎక్కువగా మక్కువగా చూపుతున్నారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా తెగతాగేస్తున్నారు. ప్రధానంగా యువత బీర్లవైపే మొగ్గుచూపుతున్నారనడంలో అతిశయోక్తిలేదు. సాధారణరోజుల్లో ఒక్కో మద్యం దుకాణం 30పెట్టెలు అమ్మడం గగణమని కానీ, వేసవి దృష్ట్యా ఒక్కో మద్యం దుకాణంలో 60నుంచి 90వరకు అమ్మకాలు జరుగుతున్నట్లు తెలు స్తుంది. దీన్ని బట్టి బీర్లు ఏవిధంగా తాగుతున్నారో అర్థమౌతుంది. అతిగా బీరు సేవిస్తే లివర్ చెడిపోయే ప్రమాదం ఉంటుందని డాక్టర్లు అభిప్రాయ పడుతున్నారు. అయితే చాలా మంది బీరులో ఆల్కహాల్ తక్కువగా ఉంటుందనుకుంటారు. కానీ అది చాలా పొరపాటు, బీరులో ఆల్కహాల్ పర్సంటేజీ తక్కువగా ఉన్నా.. సమస్య తలెత్తడం ఖాయం. అలాగే బీరు మూలానా బ్రెయిన్‌పై కూడా ఎఫెక్ట్ పడుతుంది. చేతులు వనకడం, రక్తహీనతకు గురికావడం వంటివి చోటుచేసుకుంటాయి. వేసవిలో మద్యానికి దూరంగా ఉంటేనే మంచిదని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు.

## బెట్టింగు మాయలో పడి..

- బెట్టింగ్ జోరు.. యువత బేజారు
- వ్యసనంగా మారిన ఐపిఎల్ బెట్టింగ్
- ఈజీ మనీకోసం యువకుల ఆరాటం
- పందెంకోసం అప్పులు, బంగారం, బైకుల తాకట్టు

హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: క్రికెట్ ప్రేమికులకు వినోదాన్ని అందించే ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) తోయువత పెడతోవపడుతుంది. క్రికెట్ బెట్టింగులకు జేబులను గుల్ల చేసుకుంటున్నారు. ఈజీగా మనీ సంపాదనే ధ్యేయంగా బెట్టింగులకు అడుగులేస్తుంది. ఏటా మార్చి, ఏప్రిల్‌లో జరిగే ఐపీఎల్‌తో ఎందరో యువకులు రోడ్డున పడి జీవితాలను కోల్పోతున్నారు. క్రికెట్‌ను క్రీడలా చూడాల్సిన విద్యార్థులు యువత దీన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారు. మ్యాచ్ జరిగే సమయంలో యువత చేతిలో డబ్బు లేకపోతే తల్లిదండ్రులు ప్రేమతో ఇచ్చిని ద్విచక్రవాహనాలు, సెల్‌ఫోన్‌లు బంగారు గొలుసులు తాకట్టు పెట్టి బెట్టింగ్ కాస్తున్నారు. ఎన్నో ఆశలతో కొన్ని జట్లుపై బెట్టింగ్‌కు దిగుతూ యువత చేతులు కాల్చుకుంటుంది. కాగా ఈవ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే సాగుతుండటంతో విషయం బయటకు పొక్కటం లేదు. ముఖ్యంగా ఈవ్యవహారాన్ని అడ్డుకుందామని పోలీసులు ప్రయత్నించినా.. చిన్నసాక్ష్యం కూడా దొరకడం లేదని చెప్పవచ్చు. వాట్సాప్‌లో షేరింగ్స్, ఆన్‌లైన్‌లో మనీట్రాన్స్‌ఫర్, టాస్ దగ్గర్నుంచి బాల్, రన్, వికెట్.. ఇలా ఒక్కోదానికి ఒక్కోరేటు. ఇక సిక్సులు, ఫోర్లకు వేలల్లోనే.. ఇదీ ఆన్‌లైన్ అడ్డాగా సాగుతున్న క్రికెట్ మాఫియా బెట్టింగ్ దందా.నేషనల్ ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచులు జరిగే సమయంలో జోరుగా బెటి ంగ్ చేసే ఈముఠాలు తాజాగా ఐపీఎల్ సీజన్‌లలో మరింత స్పీడు పెంచాయి.ఇప్పటికికే నగరంలో నాలుగు గ్యాంగ్స్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు...ఐపిఎల్‌పై గట్టినిఘా పెట్టారు.

**రేటింగ్స్ ఆధారంగా బెట్టింగ్..** మ్యాచ్‌లో పాల్గొంటున్న జట్లకు రేటింగ్స్‌ను బలాబలాలను బుకీలు ఇస్తున్నారు. బలంగా ఉన్నజట్టుకు తక్కువ రేటింగ్, బలహీన జట్టుకు ఎక్కువ రేటింగ్ ఇస్తూ యువత జీవితాలతో ఆడకుంటున్నారు. ఉదాహారణకు బంగ్లాదేశ్,ఆస్ట్రేలియా జట్లు ఆడుతున్నప్పుడు బంగ్లాదేశ్ జట్టుకు 150రేటింగ్, ఆస్ట్రేలియాకు కేవలం 40రేటింగ్స్ ఇస్తున్నారు. లక్షరూపాయలు ఆస్ట్రేలియా వైపు బెట్టింగ్ కాస్తారు. ఆస్ట్రేలియా గెలిస్తే రూ.40వేలు మాత్రమే వస్తాయి. ఓడిపోతే మాత్రం రూ.లక్షపోతుంది. ఇలా ఆయాజట్ల బలాబలా ఆధారంగా బుకీలు చలరేగిపోతున్నారు.

**వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే..** బెట్టింగ్ దందా అంతా ఆన్‌లైన్‌లోనే సాగుతుంది. ఈవ్యవహారం ఇప్పుడు వాట్సాప్, హైక్, మేస్సేంజర్, టెలిగ్రామ్‌లను ఆధారంగా చేసుకుని నడుస్తుంది. మ్యాచ్ ప్రాంరభానికి ముందే




ఆయా జట్ల బలాబలాలపై బుకీలు రేటింగ్స్‌ను ఇస్తారు. ఈరేటింగ్స్‌పై బెట్టింగ్ కాసేందుకు బుకీలకు సంబంధించిన ఏజెంట్లు యువతకు విషయాన్ని చేరవేస్తారు. దీంతో చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా.. అప్పుగానో.. వస్తువుల తాకట్టుపెట్టో డబ్బును బెట్టింగ్‌లో పెడుతున్నారు. ఈవ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే నడుస్తుంది. ముఖ్యంగా గూగుల్‌పే, ఫోన్‌పే, పేటిఎం తదితర యాప్‌ల నుంచి నగదును ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు.

## రోడ్డు భద్రత ట్రాఫిక్‌పై అవగాహన



అవగాహన సదస్సులో పాల్గొన్ని మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎసిపి శంకరాజు

గోషామహల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: పెరుగుతున్న ట్రాఫిక్ అనుగుణంగా వాహనదారులతోపాటు విదార్థినీలు, విద్యార్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసర ఎంతైనా ఉందని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఎసిపి జి.శంకర్‌రాజు అన్నారు.అబిడ్స్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలోని సుజాత పాఠశాల అవరణలో రోడ్డుభద్రత ట్రాఫిక్ అవగాహనపై సదస్సును నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాల స్థాయి నుంచే ట్రాఫిక్ అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలన్నారు.ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై, అడపిల్లలకు సమాజంలో జరిగే చెడు పరిణామాలపై కూడా వివరించారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, ఏకాగ్రత, సమయం వృదా కాకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టిటిఐఎం ఎస్ ఎస్ఐ సిహెచ్.జ్యోతి,చైర్మన్ జయప్రకాష్‌సింగ్, కరస్పాండెంట్ అరుణసింగ్, మధు, అర్పణసక్సేనా, డేవిడ్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు పెన్షనర్ల ధర్నా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10,ప్రభాతవార్త : పెండింగ్ సమస్యలు పరిష్కరించాలంటూ పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పి.విజయకుమార్, ఎల్.మాణికొరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. జిల్లా కలెక్టరేట్ ముందు వారు నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ పేర్కొంటూ ప్రభుత్వం మాకు ప్రతి నెలా 1వ తేదీన ఇవ్వకుండా 15వ తేదీ వరకు జరుపుతున్నారని, ఇలా అయితే మా జీవితం ఎలా గడు స్తుందన్నారు. డిఎ,పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. పెన్షనర్లందరికి హాస్పిటల్స్‌లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని, ఈ-కుభేర వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. దీనిలో అసోసియేషన్ కార్యవర్గసభ్యులు ఎం.అంజిరెడ్డి, జి.మల్లారెడ్డి, ఎం.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువు బలవన్మరణం

### జీవితంపై విరక్తితో భవనంపై నుంచి కిందకు దూకి ఆత్మహత్య

గన్‌ఫౌండ్రి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: జీవితంపై విరక్తి చెంది ఓ నవ వధువు నాంపల్లిలోని గగన్‌విహార్ భవనంపై 11 అంతస్థు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. డిఐ అభిలాష్ కథనం ప్రకారం.. మూసాపేట్ భరత్‌నగర్ ప్రాంతానికి చెందిన అంజనేయులు కుమార్తె మురారీ అనూష(32), విజయవాడ ప్రాంతానికి చెందిన నాగనాంచరయ్యతో మూడు నెలల క్రితం వివాహం జరిగింది. పెండ్లియిన కొద్దిరోజుల నుంచి భార్య, భర్త మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకుంది. ఆదివారం భరత్‌నగర్ తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. సోమవారం పని ఉందని ఇంటి నుంచి బయటకు వచ్చింది. నాంపల్లిలోని గగన్‌విహార్‌లోని 11వ అంతస్తులోకి వెళ్లి భవనంపై నుంచి కింద దూకి అక్కడిక్కడే ప్రాణాలను వదిలింది. ఈ విషయం తెలుసుకున్న అబిడ్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహానికి శవ పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ కేసును ఎస్ఐ సుమన్ దర్యాప్తు చేస్తున్నారు. మరణానికి గల కారణాలు మృతురాలి తల్లిదండ్రుల ద్వారా మరిన్ని విషయాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు.

## ఉపాధ్యాయ సంఘాలన్నింటితో 'ఐక్యవేదిక' ఏర్పాటు

### తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ బాధితుల సంఘం రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మాణం



బాగ్‌లింగంపల్లి సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ బాధితుల సంఘం నేతలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకుంటే ఎస్ఎస్‌సి-2023 స్పాట్ వాల్యుయేషన్‌ను బహిష్కరిస్తామని జీవో 317 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ బాధితుల సంఘం హెచ్చరించింది. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జీవో 317 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్ష, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయకుమార్, బి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దత్తాద్రి, టిపియుఎస్ అధ్యక్షుడు హనుమంతరావు, టియుటిఎఫ్ ఉపాధ్యక్షుడు దశరథ్, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేంద్రస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో యూనియన్ నేతలు మాట్లాడుతూ అన్ని ఉపాధ్యాయ సంఘాల ఒకే వేధికపైకి రావాలని పిలుపునిచ్చింది. కోర్టుకు సంబంధం లేకుండా ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి తలచుకుంటే ఒకేరోజులో పరిష్కరించవచ్చని, అందులో జీవో 317 బాధితులకు తమ స్థానిక జిల్లాలకు కేటాయించాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని, గత పిఆర్‌సి బకాయిలను చెల్లించాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో అన్ని రకాల జబ్బులకు క్యాష్‌లెస్ హెల్త్‌స్కీంను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్స్, సరెండర్ లీవ్‌లతో సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డిఏల సాధన కోసం పోరాటం చేయాలని డిమాండ్ చేసింది. అదే విధంగా పాఠశాలల్లో స్కావెంజర్స్‌ను నియమించాలని, కొత్త పిఆర్‌సి కమిటీ ఏర్పాటు చేసి 2023 జూలై నుంచి అమలు వంటి సమస్యలున్నాయన్నారు. కోర్టు పరిధిలో ఉన్న సమస్యలను కోర్టు అనుమతితో, కోర్టు తుది తీర్పుకు లోబడి చేపట్ట వచ్చని, ఇందులో పండిట్ పీఈటిలను అప్‌గ్రేడేషన్, పదోన్నత్తులు, బదిలీలు, కామన్ సర్వీస్ రూల్స్ ఉన్నాయన్నారు. జీవో 317 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ బాధితుల సంఘం ఆర్థిక కార్యదర్శులు వినోద్, ఝున్సీరాణి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యార్యాలయం ముట్టడి.. నేతల అరెస్ట్

### పేపర్ లీకేజీలపై యూత్ కాంగ్రెస్ నిరసన

ఘట్‌కేసర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీల వ్యవహారంలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు అలసత్వం ప్రదర్శిస్తున్నారని యువజన కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శుశాంత్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ జంక్షన్‌లోని మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముట్టడించారు. గ్రూప్-1, ఎస్ఎస్‌సీ పరీక్షా పత్రాల లీకేజీపై ప్రభుత్వ వైఖరిని నిరశిస్తూ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మేడ్చల్ అధ్యక్షులు శుశాంత్‌గౌడ్ నాయకత్వంలో క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి గేటు మందు ధర్నా చేశారు. దీంతో ఘట్‌కేసర్ పోలీసులు చేరుకొని ఆందోళన చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకొని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పేపర్ లీకేజీలపై బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యధోరణి అవలంభిస్తుండటంతో నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బద్దం రుక్వర్ధన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, దమ్మాయిగూడ అద్యక్షులు సుమేష్, జవహార్‌నగర్ అధ్యక్షులు వినయ్, పోచారం అధ్యక్షులు యుగేందర్, మేడ్చల్ మండల అధ్యక్షులు వెంకటేశ్, బోడుప్పల్ నాయకులు బీరప్ప, నాయకులు సాయిరాంరెడ్డి, మహేశ్, సాయిచరణ్, సాయికుమార్, సాయి. కృష్ణ, శ్రావణ్‌నాయక్, గణేశ్‌నాయక్, మధు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన విద్యార్థులు

### 5 గోల్డ్, 4.సిల్వర్, 2.బ్రౌంజ్ మెడళ్లు కైవసం



సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్-2023.లో విజేతలను అభినందించిన షాడోస్ కుంగ్‌పూ గ్రాండ్ మాస్టర్ పి.మురళీకృష్ణంరాజు

నార్సింగి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : కరాటే విద్యను క్రమం తప్పకుండా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని షాడోస్ కుంగ్ ఫూ కరాటే అసోసియేషన్ గ్రాండ్ మాస్టర్ పి.మురళీకృష్ణంరాజు పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్-2023.లో విజేతలకు మెడళ్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో బాలికలు, యువతులు, మహిళలకు కరాటే విద్య ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆయుధం లేకుండా కాళ్ల, చేతులను ఆయుధాలుగా మలుచుకొని శత్రువులను మట్టి కరిపించవచ్చని, తప్పించుకోవచ్చని వివరించారు. నిత్యం కరాటే విద్యాను అభ్యసిస్తే ఆరోగ్యంతో పాటు చురుకుదనం పెరుగుతుందన్నారు. కరాటేలో చురుగ్గా ఉన్న వారు చదువుల్లో కూడా చురుగ్గా ఉంటారని తెలిపారు. శివకుమార్, హురున్నీషా, మోక్షిత్, గౌతమ్, చరణ్‌తేజ్‌లు గోల్డ్ మెడళ్లు, సాత్విక్, సాయికుమార్,వంశిక,అంకిత్‌లు సిల్వర్, ప్రవీణ్,రితాన్షులు బ్రౌంజ్ మెడళ్లు సాధించారని వివరించారు. ఈ కార్యక్రమంలో షాడోక్ కుంగ్ ఫూ కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కిషోర్ కుమార్, సలహాదారులు ఎ.నర్సిహ్మారెడ్డి, ఉపాధ్యక్షులు మహ్మాద్ సలీమ్ పాషా, సి.నాగరాజు, మాస్టర్ రాజుతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మరో వందేమాతరం

### రెండు ఐటీ నగరాలను కలుపుతూ మరో వందేభారత్ ట్రైన్‌ను ప్రారంభించేందుకు చర్యలు



తార్నాక, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: భారతీయ రైల్వే రూపురేఖలనను మార్చేస్తూ అందుబాటులోకి వచ్చిన వందే భారత్‌త ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికుల నుంచి రోజు రోజుకు ఆదరణ పెరుగుతోంది. దీంతో వీలైనన్ని ఎక్కువ మార్గాలల్లో వందే భారత్ సేవలను ప్రారంభించేందుకు ఇండియన్ రైల్వే చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా తెలంగాణ నుంచి మరో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును పట్టాలెక్కించేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలో హైదరాబాద్ నుంచి కర్ణాటక రాజధాని బెంగుళూరు నగరానికి కొత్త రైలును నడపాలని యోచిస్తున్నట్లు తెలుస్తుంది. శనివారం ప్రధాని నరేంద్రమోదీ సికింద్రాబాద్-తిరుపతి మధ్య కొత్త వందేభారత్ రైలును ప్రాంభించిన విషయం తెలిసిందే అయితే ఈ పర్యటన సందర్భంలోనే హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు కొత్త వందేభారత్ రైలు నడిపే అంశాన్ని ఇక్కడి బీజేపీ నేతలతో ప్రస్తావించినట్లు పలు జాతీయ మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. దీనిపై మరింత స్పష్టత రావలసి ఉంది. మరో వైపు ఇప్పటికే కాచిగూడ నుంచి బెంగుళూరుకు పలు రైళ్లు నడుస్తుండగా 570 కి.మీల దూరాన్ని కనీసం 11 గంటలల్లో కవర్ చేస్తున్నాయి. అదే సెమీ హైస్పీడ్ రైలు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి వస్తే మాత్రం ఆ సమయంలో నాలుగు గంటల సమయం తగ్గనుంది.

## పేదలకు దుస్తుల పంపిణీ

ఘట్‌కేసర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో సోమవారం నిరుపేదలకు కొంతం కుటుంబసభ్యులు దుస్తులు పంపిణీ చేశారు. స్వర్గీయ కొంతం బాల్‌రెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు, మాజీవార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి-సుగుణ దంపతులు పేదలకు వితరణ చేశారు. శివారెడ్డిగూడలోని శ్రీదండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయ-మల్లికార్జునస్వామి దేవాలయ ఆవరణలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ పిల్లలకు భోజన ప్యాకెట్లు, బిక్షాటన చేస్తున్న యాచకులకు దుస్తులను వారు పంపిణీ చేశారు. పేదలకు తమ వంతు సేవ చేసేందుకు ఎల్లప్పుడూ సహాయం అందిస్తామని తెలిపారు.

## వ్యవసాయం ఆక్వాకల్చర్ రంగాల్లో అత్యున్నత ప్రమాణాలతో పరిశోధనలు జరుగాలి

### విసి ప్రొ.రవీందర్ యాదవ్



ఒప్పందపత్రాలను చూపిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: వ్యవసాయం, ఆక్వాకల్చర్ వాటి అనుబంధ రంగాల్లో అత్యున్నత ప్రమాణాల తో పరిశోధనలు జరుగాలని ఒయు వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం వ్యవ సాయం, ఆక్వా, న్యూట్రాస్యూటికల్స్, బయోస్టిమ్యులేంట్, సూక్ష్మ జీవుల ఉత్పత్తుల అభివృద్ధి పరిశోధనలలో జాతీయ గుర్తింపు కలిగిన శ్రీ బయో అస్తెటిక్స్, సూన్తాన్ పూర్ ఒయు మైక్రో బయాలజీ విభాగంతో పరస్పర అవగాహన ఒప్పంద చేసుకుంది. ఒ.యూ ఎస్ఆర్ఐబీఐఓ మధ్య కుదిరిన అవగాహణ ఒప్పందం ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఇంటర్‌షిప్‌లు, స్కాలర్‌షిప్‌లు, నైపుణ్యాభివృద్ధికి శిక్షణ, సామర్థ్యం పెంపుదలలో ఉపాధిని పెంపొందించడానికి సహాయపడనుంది. ఒయులోని మైక్రో బయాలజీ విభాగంలో పరిశోధన, అభివృద్ధి కోసం నిధులతో పాటు లాజిస్టిక్స్ అందించేందుకు తాము మద్దతుగా నిలుస్తామని ఎంఒయూపై సంతకాలు చేసిన సందర్భంగా శ్రీ బయో మేనేజింగ్ డైరెక్టర్ డా. కె.ఆర్.కె. రెడ్డి, డైరెక్టర్ కె. శ్రీవర్షిత అన్నారు. 1974లో స్థాపించబడిన ఒ.యూలోని మైక్రోబయాలజీ విభాగం ఈ రంగంలో ప్రముఖ విభాగాల్లో ఒకటి. లైఫ్ సైన్స్ పరిశోధనలతో పాటు విద్యా, జాతీయ నిధుల ఏజెన్సీలు, పారిశ్రామిక సహకారాల నుంచి అదనపు గ్రాంట్లు అందుకోంటుంది. సూక్ష్మజీవుల ఉత్పత్తులకు చెల్లుబాటు అయ్యే ప్రోటోటైప్‌లను డిపార్ట్‌మెంట్‌లోని ఫ్యాకల్టీ అభివృద్ధి చేశారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ఎంఒయూ కమిటీ చైర్మన్ ప్రొ.జి.బి రెడ్డి, ప్రజాసంబంధాల అధికారి ప్రొ.ప్యాట్రిక్, మైక్రోబయాలజీ విభాగాధిపతి ప్రొ.సందీప్ బూర్గుల, బీఓఎస్ చైర్మన్ డా. హమీదా, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎం.వి.శారద తదితరులు పాల్గొన్నారు.

## నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చౌమహల్లా ప్యాలెస్‌లో ఇఫ్తార్ విందు



చౌమహల్లాలో ప్యాలెస్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న హోంశాఖ మంత్రి మహమూద్ అలీ,రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్,ఎంపి అసదుద్దీన్ ఓవైసీ, సిపి. సి.వి.ఆనంద్,ముస్లిం మత ప్రముఖులు

చార్మినార్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సోమవారం నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో చార్మినార్ సమీపంలోని చౌమహల్లా ప్యాలెస్‌లో ఇఫ్తార్ విందు జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ,ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ, రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎ.కె.ఖాన్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మాద్ అజహరుద్దీన్, నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్, నగర పోలీస్ ఉన్నతాధికారులు విక్రమాన్ సింగ్,ఎ.ఆర్. శ్రీనివాస్,గజారావు భూపాల్, సౌత్ జోన్ డిసిపి సాయి చైతన్య, ఏసిపిలు రుద్ర భాస్కర్, దామోదర్‌రెడ్డి, చార్మినార్ ఇన్‌స్పెక్టర్ గురునాయుడు, హుస్సేనీఆలం సిఐ నరేష్ కుమార్‌తో పాటు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి సంయుక్త

# కంటోన్మెంట్ అభివృద్ధే లక్ష్యం

## కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి



సమావేశంలో మర్రి రాజశేఖర్ రెడ్డి

అడ్డగుట్ట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: నియోజకవర్గం అభివృద్ధితో పాటుగా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన నేపథ్యంలో బోయిన్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో దివంగత శాసనసభ్యుడు సాయన్న కుటుంబ సభ్యులు బోర్డు మాజీ సభ్యులు పార్టీ నేతలుతో సమావేశం అయ్యారు. పార్టీ బలోపేతం ఆత్మీయ సమ్మెళనాలు ఆవిర్భావ వేడుకలపై సుధీర్ఘంగా చర్చించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై విమర్శలు గుప్పించారు. కంటోన్మెంట్ ఎన్నికలు వాయిదా పడడంలో బిజెపి పార్టీ హస్తం ఉందన్నారు. బోర్డుకు 750 కోట్లు సర్వీసు చార్జీలు కేంద్రం నుంచి రావాల్సి ఉండగా ఎటువంటి చర్యలు లేవని చెప్పారు. ప్రధాని నగర పర్యటనలో కేవలం ప్రభుత్వంపై విమర్శలు చేయడంతోనే సరిపెట్టారని ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని తెలిపారు. కంటోన్మెంట్ సమగ్రాభివృద్ధి కోసం కలిసి పని చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్లుకు చెందిన చైర్మన్‌లు గజ్జెల నగేష్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ మన్నె క్రిషాంక్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తెలు లాస్య నందిత నివేదిత బిఆర్ఎస్ నేతలు శ్రీ గణేష్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి మాజీ సభ్యులు ప్రభాకర్ పాండుయాదవ్ నళిని కిరణ్ లోకనాథం టిఎన్ శ్రీనివాస్ ముప్పిడి మధుకర్ ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అన్ని మతాలను గౌరవిస్తున్నాడు



ఎర్రగడ్డలో రంజాన్ కానుకలను అందజేస్తున్న జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలను గౌరవిస్తూ పండుగ పర్వదినాలను అధికారికంగా నిర్వహిస్తున్నారని జూబ్లిహిల్స్ శాసన సభ్యులు బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ అన్నారు. సోమవారం ఎర్రగడ్డ జనప్రియ గ్రౌండ్‌లో ముస్లిం సోదరి సోదరీమణులకు రంజాన్ కానుకలను అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజక వర్గంలోని ఏపండుగనైనా కులమతాలకు అతీతంగా జరుపుకుంటామని ఇక్కడ కొన్ని రాజకీయ పార్టీలు మత ఘర్షనలు చేయాలని చూశాయని కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మత ఘర్షణలు కానీ రౌడీయుజం కానీ ఎక్కడ కూడా లేదని అన్నారు. జనప్రియ గ్రౌండ్స్‌లో రూ.2కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మించడం జరుగుతుందని తొందరలోనే పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈసందర్భంగా ముస్లిం సోదరి సోదరీమణులకు రంజాన్ పండుగ శుబాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి, అజీమ్, రసూల్, సూరి, జమీల్, ముస్తాక్, ఎమ్‌డి సర్దార్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**రాజీవ్ నగర్‌లో..** ఎర్రగడ్డ రాజీవ్‌నగర్ కాలనీలో రూ.5లక్షల వ్యయంతో పార్కు సుందరీకరణ పనులను స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ పాల్గొని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహ్మద్ షరీఫ్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, కాలనీ మాజీ అధ్యక్షులు కృష్ణశర్మ, కాలనీ అధ్యక్షులు వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి



కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్,బాబా సాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ మాజీ చైర్మన్ గడ్డం సత్యనారాయణ

చార్మినార్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పేద ప్రజల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్,బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటి మాజీ చైర్మన్ గడ్డం సత్యనారాయణలు అన్నారు. పాతబస్తీ సుల్తాన్‌షాహిలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పుస్తె శ్రీకాంత్,గడ్డం సత్యనారాయణతో పాటు పలువురు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి వారు పాలాభిషేకం,పుష్పాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ పేరు చిరస్థాయిగా ఉండే విధంగా బాబా సాహెబ్ అంబద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయటంతో పాటు తెలంగాణ పరి పాలన కార్యాలయానికి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టి ముఖ్యమంత్రి కేసిఆర్ గొప్ప తనాన్ని చాటుకున్నారని తెలిపారు. దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని,దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొగల్‌పుర డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రాధాకృష్ణ,బొబ్బిలి లలిత,బి.నరేష్ కుమార్ వాల్మీకి, బి.ధరేేందర్ సింగ్, పెంద్యాల లక్ష్మణ్‌రావు,గోపీ గౌడ్,దళిత సంఘాల నాయకులు అడాళ్ళ అశోక్ కుమార్, కర్ణ కోటి దయానంద్, జివిఎస్ రామ్ ప్రసాద్, నంద కిశోర్,రాపోలు బాలరాజ్, నంద మురళితో పాటు పలువురు పాల్గొన్నారు.

# అభివృద్ధి, లక్ష్యాలపై యువతలో స్వతాగా మార్పు రావాలి



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. అరుణ

కంటోన్మెంట్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: వెస్ట్‌మారెడ్‌పల్లిలోని విజ్ఞాన్ జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం భారత్ శోకా గాక్కాయ్, ఐక్యరాజ్యసమితి గుర్తించిన సహనీయ అభివృద్ధి లక్ష్యాల గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత్ శోకా గక్కాయ్ ప్రతినిధి మౌనిక, డిగ్రి కళాశాల ప్రధానాధ్యాపకురాలు ఆచార్య డా. ఎన్.అరుణలు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత్ శోకా గాక్కా య్ ప్రతినిధి మౌనిక మాట్లాడుతూ యువతలో స్వతాగా మార్పు ద్వారనే ఈ ఆదర్శం సుసాధ్యమవుతుందన్నారు. ఇటువంటి కళాశాలలు స్వయంగా పూనుకొని చేపడుతున్న కార్యక్రమాల ద్వార సామాజిక స్రృహ మెరుగవుతుందన్నారు.ఈ సందర్భంగా వారు కళాశాల కార్యక్రమాలను భినందించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డా. ఎన్.అరుణ మాట్లాడుతూ తమ కళాశాలలో మొదటి సంవత్సరం నుంచే ఇంటర్ డిసిప్లీనరీ ప్రాజెక్టుల ద్వార సహనీయ అభివృద్ధి లక్ష్యాల గురించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంచాలకులు ఆచార్య విజయప్రసాద్, మౌనిక, డా. జయశ్రీ, డా. విజయ ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి రావడానికి పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభసభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. పార్లమెంటరీ పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యులుగా డాక్టర్ కె.లక్ష్మణ్ ఎన్నికైన సందర్భంగా గాంధీనగర్‌లోని ఆయన నివాసంలో బిజెపి సీనియర్ నేత సూర్యనారాయణశర్మ కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు యుద్ధసైనికుల్లాగా పనిచేయాలన్నారు. ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నందున పార్టీ కార్యక్రమాలపై ఫోకస్ పెట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ హామీలు, వైఫల్యాలను ప్రజల మధ్య ఎండగడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. సూర్యనారాయణ శర్మ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశభద్రత కోసం చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. పేద ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చేరుతున్నాయన్నారు. మహిళలకు కూడా అన్నిరంగాల్లో అవకాశాలు కల్పిస్తూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడానికి శాయాశక్తులా కృషి చేస్తానన్నారు.

## ఆత్మగౌరవ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

హుస్నాబాద్,ఏప్రిల్10,ప్రభాతవార్త : జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఈనెల 12న నిర్వహించనున్న మాల,మాల ఉపకులాల ఆత్మగౌరవ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు పిలుపునిచ్చారు.సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్యతో కలసి సమ్మేళనం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.



చలివేంద్రాన్ని ప్రారంభించి పాదాచారులకు మంచినీరు అందజేస్తున్న కావ్య కిషన్‌రెడ్డి, చిత్రంలో డాక్టర్ ఎన్.గౌతంరావు, అచ్చిని మహేష్ తదితరులు

# చలివేంద్రం ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : అంబర్‌పేట చేనంబర్ చౌరస్తాలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్య కిషన్‌రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. సోమవారం బిజెపి సీనియర్ నాయకుడు అచ్చిని మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో బిజెపి నేతలు ఎప్పుడూ ముందుంటారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అచ్చిని మహేష్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, కార్పొరేటర్లు బి.పద్మ, కన్నె ఉమారమేష్‌యాదవ్, బిజెపి నాయకుడు బి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రోబోటిక్స్ ప్రదర్శన




మాట్లాడుతున్న ఒ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ వేదికపై డా.పి.శంకర్

తార్నాక, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ఒ.యూ ప్రాంగణంలో ఉన్న మోడల్ హైస్కూల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత పదవుల్లో ఉన్నారని ఒ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ పేర్కొన్నారు. ఒ.యూ లో ఉన్న మోడల్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్‌ఫైర్, రోబోటిక్స్ ఎగ్జిబిట్స్‌ను ముఖ్య అతిథులుగా హాజరైన రిజిస్ట్రార్ లక్ష్మినారాయణ ప్రారంభించి స్టూడెంట్స్‌ను అభినందించారు. స్పెషల్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొ. పి.శంకర్ మాట్లాడుతూ విశాలమైన క్రీడామైదానం, కంప్యూటర్ ల్యాబ్, రోబోటిక్స్‌లో విద్యార్థులు ఉత్తమ నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. ఉత్తమమైన టీచర్స్‌తో ఇక్కడ బోధన చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిద నృత్యాలు, పాటలకు పాడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సహదేవ్, సురేష్‌కుమార్,వసుద, ఉమాకాంత్, స్కూల్ హెచ్‌ఎం. బి.జ్యోతి, టీచింగ్ స్టాఫ్, పూర్వవిద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భజరంగ్‌సేనా కార్యాలయం ప్రారంభం



భజరంగ్‌సేనా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జాతీయ అధ్యక్షులు రణబీర్ పాటియార్‌జీ

గన్‌ఫౌండ్రి, ఏప్రిల్ 10ప్రభాతవార్త: నేటి యువత హిందు ధర్మ పరిరక్షణ కోసం పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని భజరంగ్‌సేనా జాతీయ అధ్యక్షులు రణబీర్ పాటియార్‌జీ అన్నారు.సోమవారం విఎన్ఆర్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర భజరంగ్‌సేనా కార్యాలయాన్ని అధ్యక్షులు శివప్రసాద్, ఉపాధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త,జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్‌శర్మ,రఘునందన్‌శర్మ,జాతీయ కోఆర్డినేటర్ రామ్‌శంకర్‌మిశ్రాజీలతో కలిసి జాతీయ అధ్యక్షులు రణబీర్ పాటియార్‌జీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణ్‌దీప్,రంజనీ,సూర్యశుక్లా,మనోజ్ పాల్గొన్నారు.

## రోగి సహాయకులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ

గన్‌ఫౌండ్రి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: టిఎన్‌జిఓ యూనియన్,అసద్‌అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి వద్ద రోగులకు సహాయకులకు డాక్టర్,సేవరత్నా,టిఎన్‌జిఓ అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ అన్నదానం చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహకఅధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బి.శంకర్,వైదిక్‌శాస్త్రీ,ముఖీంఖురేషీ, క్యాన్సర్ ఆసుపత్రి సిబ్బంది అరుణజ్యోతి,బి.శివకుమార్,మహమ్మద్ వహిద్, జగన్‌కుమార్,రామకృష్ణారెడ్డి,ఉస్మాన్‌అలీ తదితరులు పాల్గొన్నారు. కాగా రంజాన్‌మాసంలో పేదలకు అన్నదానం చేయడం సంతోషదాయకమన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

శామీర్‌పేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన జీడి సతీష్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం 45వేల రూపాయలు మంజూరు కావటంతో చెక్కును ఆయనకు రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి అందజేశారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన జీడి సతీష్‌కు ఆరోగ్య సేవలు పొందటానికి ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును మంత్రి అందజేశారు. ఆర్థికంగా చేయూత నందించటానికి ప్రభుత్వం సిఎం రిలీఫ్‌ఫండ్‌ను అందజేస్తుందన్నారు.

## పల్లె పల్లెకి ఇంటింటికి బిజెపి ప్రచారం



ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లోని బిజెపి ఓబిసి కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పల్లె పల్లె ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని చేపట్టారు. దేశ వ్యాప్తంగా బిజెపి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముద్రించిన కరపత్రాలను కార్యకర్తలు ఇంటింటికి పంపిణిచేసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకుడు జి.రామన్‌గౌడ్, సెంట్రల్ జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, కన్వీనర్ సత్యనారాయణలాల్, నాయకులు వేణుగోపాల్‌యాదవ్, వైద్యనాధ్, సందీప్, పురుషోత్తం, అనిల్, నర్సింగ్‌గౌడ్, మల్లేష్, అనిల్ పాల్గొన్నారు.

## మజీద్‌లో ముస్లింలకు గిఫ్ట్‌లు



రంజాన్ కానుకలు పంపిణి చేస్తున్న ఎంఎల్ఎ

హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: పవిత్రమైన రంజాన్ పండువను పురస్కరించుకుని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంటకేష్, కార్పొరేటర్ ఉమా రమేష్‌యాదవ్ సోమవారం బర్కత్‌పురలోని రంజాన్ గిఫ్ట్‌లను స్ధానిక మజీద్‌లో ముస్లింలకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు దిడ్డి రాంబాబు, నాగేంద్ర, బాబ్జి, సూర్యారావు, సురేష్, రాజేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మజ్యోతిబాపూలే జయంతి ఉత్సవ కమిటీ నియామకం

సికింద్రాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిపే మహాత్మ జ్యోతీబాపూలే 197వ జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన బర్ల మణిమంజరి సాగర్ నియమితులయ్యారు. దీనికి సంబంధించిన జీఓను రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది. ఈ సందర్భంగా మణిమంజరి మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పటించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఇందుకు సహకరించిన బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్‌యూజే ఆధ్వర్యంలో కంటివెలుగు

ధర్నాచౌక్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే) ఆధ్వర్యంలో జర్నలిస్ట్‌ల కోసం ప్రత్యేకంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం బాగ్‌లింగంపల్లిలోని ఎంహెచ్ భవన్‌లోని ఎంవిఎస్ఆర్ మెమోరియల్ హాస్పటల్‌లో నిర్వహించిన ఈ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా దాదాపు 150 మంది జర్నలిస్ట్‌లు, వారి కుటుంబసభ్యులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ వెంకట్, పద్మజ, కంటి వెలుగు ప్రోగ్రామ్ ఆఫీసర్ అశ్మిత తదితరులు శిబిరాన్ని సందర్శించి, కార్యక్రమ శైలిని పరిశీలించారు. హెచ్‌యూజే అధ్యక్ష కార్యదర్శులు అరుణ్‌కుమార్, జగదీష్‌లు మాట్లాడుతూ హెచ్‌యూపే అభ్యర్థనమేరకు జర్నలిస్ట్‌ల కోసం ప్రత్యేకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ప్రభుత్వానికి, సహకరించిన డీహెచ్ శ్రీనివాసరావుకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యుజేఎఫ్ నాయకులు, హెచ్‌యూజే నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ కానుకులు పంపిణీ



రంజాన్ కానుకులు పంపిణీ చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : రంజాన్ పండుగను ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ తోఫాలను అందజేస్తున్నదని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.సులేమాన్ నగర్ డివిజన్ పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకు సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రంజాన్ కానుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని పండుగులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయ ప్రకాష్, పోరెడ్డి ధర్మారెడ్డి,ప్రేమ్ గౌడ్, ముర్తుజా అలీ, ముజిమిల్ అహ్మద్, గౌస్, పడమటి శ్రీ ధర్, మాదూరి ప్రభాకర్ రెడ్డి, షౌకత్ అలీతో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుటుంబ అవినీతిపై పోరాటానికి ప్రధాని పిలుపుకు స్వాగతం

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

సైఫాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: రాష్ట్ర కుటుంబం అవినీతిపై పోరాటానికి ప్రజా సహకారం కావాలనే ప్రధాని నరేంద్ర మోదీ పిలుపును తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఆహ్వానిస్తున్నది. ఇందుకు అవసరమైన తక్షణ కార్యాచరణను చేపట్టాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ కోరారు. దీనిపై చర్యలు తీసుకోకుండా కేవలం రాజకీయ లాభాలకు మాత్రమే వినియోగించుకుంటే ఆయన పార్టీ కూడా మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. సోమవారం నాడిక్కడ జరిగిన సంఘం రాష్ట్ర నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఎదుర్కొంటున్న అతి సమస్య భయకరమైన స్థాయిలో రాష్ట్రం అవినీతిని ఎదుర్కొంటున్నది అక్షర సత్యమన్నారు. గత, ప్రస్తుత భవిష్యతు_ ఎన్నికల్లో రాష్ట్ర అధికార పార్టీ కొన్ని వేలకోట్లు ఎన్నికలకై ఖర్చు చేస్తామనేది దేశమంతట చర్చ జరుగుతున్న కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈ అవినీతిని నిర్మూలించే చర్యలలో విఫలమైందని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రదానమైన ఒక పత్రిక, ప్రముఖ జర్నలిస్టు తన ముఖాముఖి సంభాషణల్లో సిఎం కెసిఆర్ తనను నాయకుడిగా చేస్తే 540 లోక్‌సభ స్థానాల అభ్యర్థుల ఎన్నికల ఖర్చును భరిస్తాననే అంశాన్ని భయటపెట్టడం ద్వారా అవినీతి డబ్బుకు ప్రాథమిక సాక్ష్యాదారాలు దొరికినా కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోలేదని సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిసి నేతలు సుధాకర్, ముదిజ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే వారికి పట్టం కడితేనే అభివృద్ధి సాధ్యమవుతుంది : ప్రకాశ్‌గౌడ్

### ప్రకాశ్‌గౌడ్‌ను లక్ష మెజారిటీతో గెలిపించి, మంత్రిని చేద్దాం

### సొంతగూటికి చేరుకున్న కౌన్సిలర్ పత్తి ప్రవీణ్



నార్సింగిలో ఏర్పాటు చేసిన "బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం" సభా వేదికపై నుంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : నిరంతరం నిరుపేదలకు అండగా ఉంటున్న బీఆర్ఎస్ పార్టీకి పట్టం కడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గండిపేట మండల అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా అధ్యక్షతన నార్సింగి మున్సిపాలిటీలో "బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం" ఘనంగా జరిగింది. వందలాది మంది కార్యకర్తలు తరలి రావడంతో సభా ప్రాంగాణంలో కుర్చీలు లేక చాలా మంది సమావేశం ముగిసేంత వరకు నిలబడే ఉన్నారు. నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి,వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, అధ్యక్షులు సురేష్‌గౌడ్‌లతో కలిసి ఎమ్మెల్యే బిఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఆరు నెలలు చాలా కీలకమైనవని, పార్టీలోని పాత,కొత్త నాయకులంతా సమిష్టిగా పార్టీ పటిష్టత కోసం పని చేయాలని సూచించారు. ఒక్కో కార్యకర్త సైనికుడిలా పని చేసి 10.మంది కొత్త వారిని పార్టీలోకి తీసుకురావాలని, ఓట్లు వేయించాలని పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎంపిపి టి.మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు గండిపేట మండలంలో జరిగిన అభివృద్ధి వివరాల పట్టకను చదివి వినిపించారు.

**లక్ష మెజారిటీతో గెలిపించి, మంత్రిని చేద్దాం : నర్సిహ్మా**

రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుమార్లు గెలిచిన టి.ప్రకాశ్‌గౌడ్‌ను వచ్చే ఎన్నికల్లో సైతం గెలిపించి మంత్రిని చేసుకుందామని గండిపేట మండల అధ్యక్షులు నర్సిహ్మా పేర్కొన్నారు. కోట్లాది రూపాయలను వెచ్చించి బండ్లగూడ, మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేయించారన్నారు.

**సొంత గూటికి చేరిన పత్తి ప్రవీణ్ :** నార్సింగిలో టిఆర్ఎస్ జెండాను పట్టుకున్న మొదటి వ్యక్తి పత్తి ప్రవీణ్ గత మున్సిపల్ ఎన్నికల్లో సీటు రాక స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలన్న కసితో తిరిగి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఇతడికి ఎమ్మెల్యే గులాబీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్‌రెడ్డి, కె.రామకృష్ణారెడ్డి, జి.నాగేష్ యాదవ్, ఎం.ప్రవీణ్ యాదవ్, గణేష్, ప్రశాంత్ యాదవ్, హరిశంకర్, సంతోష్, కౌన్సిలర్లు జి.శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ భూములను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : జిల్లా పరిధిలోని కీసరలోని భూదాన్ భూములను ఆక్రమిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని, ఆ భూముల్లో పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాలమల్లేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లాలోని కీసరలో ఉన్న భూదాన్ భూములు ఆక్రమణలకు గురికాకుండ చూడాలని,కబ్జాలను ఆపాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోటపల్లి శంకర్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు, బికెఎంయు నాయకులు, కార్మికులు పలువురు పాల్గొని ధర్నా చేశారు. ఈ సందర్భంగ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాలమల్లేశ్ మాట్లాడుతూ భూదాన్ భూముల్లో పేదలు ఇళ్ల కోసం గుడిసెలు వేసుకుంటే పోలీసులు, రెవెన్యూ అధికారులు హుటా హుటిన వచ్చి గుడిసెలను తొలగించి, భూకబ్జాదారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం భూదాన భూములను ఈ భూకబ్జాదారుల నుంచి రక్షించకుంటే పెద్ద ఎత్తున సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ప్రజలను సమీకరించి భూధాన భూములను ఆక్రమిస్తామని ఆయన హెచ్చరించారు. ఆ భూములు భూకామాంధుల పరం కాకుండ ప్రభుత్వం జోక్యం చేసుకుని తక్షణమే వాటిని పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగ ఉండటానికి గూడు లేని పేదలు ప్రజలు ఎంతో మంది ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లస్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వకపోవటం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు సంవత్సరానికి 200రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలకు రోజుకు 600రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి స్థలం ఉండి ఆర్థిక స్థోమత లేని వారు ఇళ్లు నిర్మించుకోటానికి ప్రభుత్వం 6లక్షల రూపాయలు ఇవ్వాలని బాలమల్లేశ్ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా కార్మిక సంఘం కార్యదర్శి తోటపల్లి శంకర్, జిల్లా కార్యవర్గసభ్యులు రచ్చ కిషన్, మహాలక్ష్మి, స్వరూప, ఐలయ్య, యాదయ్యగౌడ్, సల్మాన్‌భేగ్, యాదగిరి, ఎం.రాజేశ్వరి, లక్ష్మణ్, రవినాయక్, రాజేశ్, మహేశ్, ఇమ్రాన్, సుగుణ, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డికి నాయకులు కలెక్టర్‌కు వెళ్లి వినతిపత్రాన్ని అందజేశారు.

**కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో 89 దరఖాస్తులు**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ప్రజల నుంచి 89ధరఖాస్తులు అందినట్లు, ప్రజావాణిలో వచ్చిన వాటిని జిల్లా సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ నర్సింహ్మారెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యలపై, ఫిర్యాదులు, ధరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ పెండింగ్‌లో ఉన్న ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాదాన్యత ఇచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదుదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆయన సూచించారు.

## పేద మహిళలకు ఉచితంగా ప్రసవాలు

**లోపాముద్ర ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాధవిలత**

హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: లోపాముద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదమహిళలకు ఉచితంగా ప్రసవాలు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ మాధవిలత తెలిపారు. ఈమేరకు బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. పేదరికం కారణంగా ఏఒక్కమహిళ ప్రసవం కోసం యాతన పడకూడదనే లక్ష్యంతో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విరించి వైద్యులు సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. నగరంలోని పాతబస్తీతోపాటు పేదల అధికంగా నివసించే బస్తీలు, కాలనీల్లో పర్యటించి అవసరమైన వారిని గురినతంచి వారికి ఉచితంగా ప్రసవాలు చేస్తామని చెప్పారు. కార్యక్రమాన్ని అమలు చేయడానికి స్థానిక ఆశావర్కర్లు, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీవో)లు సహకరిస్తారని ప్రసవానికి ముందు మొదటి దశలో వారు కాబోయే తల్లికి మంచి పోషకారం అందేలా చూడటం అవసరమైనపరీక్షలు నిర్వహించి మందుల అందజేస్తామన్నారు. అలాగే రెండోదశలో అనుభవజ్ఞులైన వైద్యులతో డెలివరీ నిర్వహించి తల్లిబిడ్డ ఇద్దరి భద్రత,శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.మూడోదశలో పుట్టిన శిశువు టీకాతోపాటు చిన్నారుకు వాల్సిన సంరక్షణ వస్తువులన్నీ అందజేస్తామన్నారు. ఈఏడాది 1008మందికి ఉచితంగా ఈసేవలు అందించడమే లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## లంబాడీతండలో కమాన్ నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్నముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తన సొంత డబ్బులతో బాగ్‌లింగంపల్లిలోని లంబాడితండ ప్రాంతంలో నిర్మించతలపెట్టిన కమాన్(ఆర్చ్) నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. అనంతరం బస్తీలోని వివిధ ప్రాంతాలలో స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. లంబాడితండ బస్తీలో ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణం వల్ల నేడు గౌరవంగా జీవిస్తున్నారని అన్నారు. బస్తీ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన కలుషిత నీరు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నూతనంగా వీడీసీసీ రోడ్ల నిర్మానానికి అధికారులకు వివరించి త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, లంబాడితండ బస్తీ అధ్యక్షుడు వడిత్యా కల్యాణ్‌నాయక్, దేవేందర్‌నాయక్, నారాయణ, మున్నా, సంజీవ్, రాజునాయక్, బిఆర్ఎస్ నాయకులు టెంపుల్ జనార్దన్, టీవీ.రాజు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి తెలుగు కథారచయిత్రి బండారు అచ్చమాంబ



కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య కొలకలూరి ఇనాక్, కళావిఎస్ జనార్దనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: తొలి తెలుగు కథారచయిత్రి బండారు అచ్చ మాంబ అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యా లయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు కళావి ఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన ప్రముఖ కథా రచయిత్రి బండారు అచ్చమాంబ యాదిలో కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ అచ్చమాంబ గురజాడ అప్పారావు కన్నా 10ఏళ్ళ ముందే 1902 నవంబరు నెలలో రాసిన 'ధన త్రయోదశి' కథ ఎంతో ప్రాచుర్యం పొందిందని అన్నారు. ఆమె ప్రథమ స్త్రీవాద చరిత్రకారిణి, ఆమె రచించిన గుణవతియగు స్త్రీ, జానకమ్మ, దంపతుల ప్రథమ కలహము, సత్పాత్ర దానము, స్త్రీ విద్య, భార్యాభర్తల సంవాదము, అద్దమ ఉను సత్యవతి యును, బీద కుటుంబం, ప్రేమ పరీక్షణము, ఎరుపుసొమ్ము పరువు చేటు తదితర రచనలు చేశారని అన్నారు. వివిధ భాషలలో స్త్రీ సాహిత్యం రాసిన రచయిత్రుల గురించి ఆమె గొప్ప రచనలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ ముక్తేవి భారతి, కేంద్ర సాహిత్య అకాడమి సభ్యురాలు ఎస్‌పి.భారతి, గానసభ పాలకమండలి సభ్యురాలు గుండవరపు గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు దేశచరిత్రలో నిలిచిపోతుంది



సమావేశంలో మాట్లాడుతున్న గజ్జెల కాంతం తదితరులు

**ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం**

హైదరాబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త: భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 124 అడుగులు విగ్రహ ఏర్పాటు దేశచరిత్రలో ఓమైలురాయిగా నిలిచిపోతుందని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం అన్నారు. బంజారాహిల్స్‌లోని ఓహోటల్‌లో భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం అనేఅంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి వివిధ ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు,విద్యార్థి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. భారతదేశ సామాజిక ఆర్థిక అసమానతలపై తీవ్రంగా అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఈగడ్డపై జన్మించిన ప్రతి ఒక్కరు సమాన హక్కులతో జీవించాలని లక్ష్యంగా రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న రాజ్యాంగాన్ని దేశాన్ని పాలిస్తున్న ప్రధాని గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదే సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్మిస్తున్న సచివాలయానికి అంబేద్కర్ పేరును నామకరణం చేయడంతోపాటు దేశంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు గందం రాములు, ఎంబిసి సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు కోలా శ్రీనివాస్, తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్, డాక్టర్ బానోత్ సంజీవ్ నాయక్, డాక్టర్ రవీందర్ నాయక్, అంబేద్కర్ జయంతోత్సవాల వైస్ చైర్మన్ రాజలింగం, వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తారి మారయ్య ,రామకృష్ణ ,ఉప్పరసంఘం అధ్యక్షులు శేఖర్‌సగర, రవికుమార్ గుప్త, చింతకింది అనురాధ, బత్తిని కీర్తిలతగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది నంది పురస్కారాలు ప్రదానం

చిక్కడపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: కళానిలయం సాంస్కృతిక సంఘసేవా సంస్థ అధినేతలు కె.సురేందర్, పుష్పలత ఆధ్వర్యంలో శోభకృత్‌నామ సంవత్సర ఉగాదినంది పురస్కారాలు, 'బలగం' చిత్రం తారలకు అభినందన సత్కార కార్యక్రమం సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు హాజరై బలగం చిత్రం యూనిట్ సభ్యులను సత్కరించి అభినందించారు. ఉగాది నంది పురస్కారాలను ప్రముఖ నటి, హరికథ భాగవతారిణి విజయలక్ష్మి, ప్రముఖ నటి, సురభి కళాకారిణి సురభిలలితలకు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విశిష్ట అతిథులుగా సినీ నిర్మాతలు వి.మురళధర్, డాక్టర్ సిహెచ్.బద్రినాథ్, సంఘసేవకులు, వైద్యులు డాక్టర్ వీరభోగ వసంతరాయలు, తెలంగాణ జాగృతి సరస్వతి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి అధ్యక్షురాలు దాసరి రమ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయనీగాయకులు ఆలపించిన చిత్రగీతాలాపన అందరిని అలరించింది.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిరసన దీక్ష



కలెక్టరేట్ ముందు నిరసన దీక్ష చేపట్టిన రిటైర్డ్ ఉద్యోగులు

హైదరాబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త: ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల అపరిస్కృత సమస్యలు పరిష్క రించాలని రిటైర్డ్ ఉద్యోగులు రోడ్డెక్కారు ఈమేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. అబిడ్స్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళన చేస్తూ తమ సమస్యలు పరిష్కరించాలని నినదించారు. అనంతరం జిల్లాకలెక్టర్‌లోకి వెళ్లగా కలెక్టర్ లేకపోవడంతో డిఆర్‌వోకు వినతిపత్రం సమర్పించి వచ్చారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఇందర్‌సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈనిరసన దీక్షలో పెన్షనర్స్ అసోసియేసియేషన్ జేఏసీ చైర్మన్ వి.లక్ష్మయ్య, కోశాధికారి రాజేందర్ బాబు, వైస్ చైర్మన్ విశ్వాస్‌రెడ్డి, ఎ.గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కఠోర దీక్షలతో ఉపవాసం పాటిస్తారు



మజీద్ ఈ ఫాతీమి వద్ద ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : ఎంతో కఠోర దీక్షలతో రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను ముస్లిం సోదరులు పాటిస్తారని హెల్పింగ్ హ్యూమన్ చారిటబుల్ ట్రస్ట్ మానేజింగ్ డైరెక్టర్ షేక్ మహ్మద్ మక్బుల్ అన్నారు. సోమవారం మజీద్ ఈ ఫాతిమి వద్ద హెల్పింగ్ హ్యూమన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. అదేవిధంగా రంజాన్ మాసం మొదలయినప్పటి నుండి ప్రతిరోజు ఉదయం అల్పాహారం, సాయంత్రం ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయడం జరుగుతుందని దాదాపు 7వం దల మంది వరకు పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. తమకున్నదానిలో కొంత ఇతరులకు సాయం చేసినపుడే జీవితంలో నిజమైన సంతృప్తి చేకూరుతుందని పేర్కొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

అఫ్జల్‌గంజ్,ఏప్రిల్ 10ప్రభాతవార్త: పెరుగుతున్న జనాభా అనుగుణంగా డివిజన్ పరిధిలోని పలుబస్తీలల్లో మంచినీటి పైపులైన్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు. సోమవారం గొల్లకిడికి నుంచి పురానాపూల్ ఎస్.వినగర్ ప్రధాన రహదారి అనుకుని నూతనంగా చేపట్టడుతున్న మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.కొంత వరకు మంచినీటి సమస్య తీరుతుందన్నారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్,కె.వెంకటేష్ మోహన్.తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా అడుగులు

ములుగు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పునరావాస కాలనీ మామిడ్యాలలో ఏఎంసి ఉపాధ్యక్షుడు కోడూరి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.64 లక్షల వ్యయంతో నూతన ఆసుపత్రి భవనం, ప్రహరీ నిర్మాణం కోసం ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, లింగారెడ్డి పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లి నుంచి భారీగా తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



వట్టినాగుపల్లి, వివేకానందనగర్ కాలనీల నుంచి భారీ ఎత్తున ఆత్మీయ సమ్మేళనానికి తరలి వస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నార్సింగి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : నార్సింగి మున్సి పాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి, వివేకానందనగర్ కాలనీల నుంచి భారీ ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనంకు తరలి వెళ్లారు. మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, సీనియర్ నేత, మాజీ ఎంపిటిసి గొల్ల నాగేష్ యాదవ్‌ల నాయకత్వంలో 30.కార్లలో పెద్ద ఎత్తున సభాస్థలికి చేరుకున్నారు. దారి పొడవున బిఆర్ఎస్ జిందాబాద్, ప్రకాశ్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. నార్సింగి రేడియల్ రోడ్డును మొత్తం జెండాలు, తోరణాలతో, భారీ ప్లెక్సీలు,పోస్టర్లు, కటౌట్లతో గులాబీ మయంగా మార్చారు. ఈ సందర్భంగా రేఖ యాదగిరి, నాగేష్ యాదవ్‌లు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశించే ఏ కార్యక్రమమైనా విజయవంతం చేసి తీరుతామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకాశ్‌గౌడ్‌ను లక్ష మెజారిటీతో గెలిపించడంలో మేము కీలకపాత్ర వహిస్తామని స్పష్టం చేశారు. విప్రో భూ బాధితులకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని ఎమెల్యేను కోరామని, మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారని తెలిపారు. పెద్ద ఎత్తున వట్టినాగులపల్లి, వివేకానందనగర్ కాలనీల నుంచి వచ్చిన కారకర్తలతో సభా ప్రాంగాణమంతా నిండిపోయింది.

## ఒయు లేడీస్ హాస్టల్ డైరెక్టర్‌గా డా.వై. కల్యాణలక్ష్మి

తార్నాక, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సీటీలోని లేడీస్ హాస్టల్ డైరెక్టర్‌గా ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డా. వై. కళ్యాణలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ నుంచి ఉత్తర్వ్యూలను తీసుకున్నారు. విద్యార్థినులకు హాస్టల్స్‌లో సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని డా. కల్యాణలక్ష్మి పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమంగా గుడిసెల ఏర్పాటుపై ఫిర్యాదు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10,ప్రభాతవార్త : జిల్లా పరిధిలోని దేవరయాంజాల్ గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 709గల భూమిలో స్థానికేతరులు అక్రమంగా గుడిసెలు వేస్తున్నారని, కబ్జాలు చేయిస్తూ కొంత మంది దళారులు అక్రమాలకు పాల్పడుతున్నారని, స్థానికులకు ఇళ్లస్థలాలు దక్కేలా చూడాలని మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్‌కు, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతిలకు దేవరయాంజాల్‌కు చెందిన పలువురు ఫిర్యాదు చేసి వినతిపత్రాలను అందజేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, దళారులపై తగు చర్యలు తీసుకోవాలని వారిని కలిసి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగ గ్రామానికి చెందిన పలువురు పేర్కొంటూ సర్వేనెంబరు 709లోగల ప్రభుత్వ భూమిలో కొంత మంది దళారులు జిఓ 58,59కింద ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి లక్షల రూపాయలు అధికారుల పేర్లు చెప్పి వసూల్ చేస్తున్నారని, గుడిసెలు వేయిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, మంత్రి మల్లారెడ్డిలు ప్రభుత్వం నుంచి పేద ప్రజలకు ఉచితంగ ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నామని పేర్కొంటూ ఉండగ స్థానికేతరులు, ఇతర జిల్లాల నుంచి వరంగల్, మహబూబ్‌నగర్, ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారికి ఆ భూమిలో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని కొందరు గుడిసెలు వేయించి కొందరు లక్షల రూపాయలు దండుకుంటున్నారని విమర్శించారు. దేవరయాంజాల్‌లోని నిరుపేదలు, వికలాంగులు, వితంతులు ఇళ్లు లేక ఒకే ఇంట్లో నలుగురు ఉంటూ అదీచాలక అద్దె ఇళ్లలో ఉంటూ అద్దెలు చెల్లించలేక అవస్థలు పడుతున్నామని, పలు సార్లు మండల తహసీల్దార్‌కు వివరించామని,స్థానికులకు దేవరయాంజాల్ గ్రామ ప్రజలకు అర్హులైన వారికి ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిఆర్‌ఓను, జిల్లా లా ఆఫీసర్‌ను కలిసి కోరారు.

## టీవీ న్యూస్ రీడర్స్‌కు పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: న్యూస్‌రీడర్స్‌కు భాషపై స్పష్టత అవసరమని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు అన్నారు. ఆరాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆరాధన టీవీ న్యూస్ రీడర్స్ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు హాజరు కాగా కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం పాల్గొనగా సభను యువకళావాహిని సంస్థ అధినేత లంక లక్ష్మీనారాయణ ప్రారంభించారు. సభకు కామధేను గోసంరక్షణ సమితి చైర్మన్ జి.హన్మంతరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో లలిత పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు డాక్టర్ చిల్లా రాజశేఖర్‌రెడ్డి, కళాభిమాని శైలజ, సరితకృష్ణ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సంఘసేవకురాలు సరిత లాక్కకుల, బిజెపి వరంగల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఇనుగాల యుగేంధర్‌రెడ్డి, జబ్బార్ ట్రస్ట్ అధినేత ఫరీద్‌బాబా, వీరభోగ వసంతరాయలు పాల్గొన్నారు. న్యూస్‌ఛానళ్లలో పనిచేస్తున్నవారి సేవలను గుర్తించి సత్కరించుకోవడం విశేషమన్నారు. ఈ సందర్భంగా సప్తస్వర మాధురి లలితారావు సారథ్యంలో తెలుగు–హిందీ సినీ సంగీత విభావరి కార్యక్రమం గాయనీ గాయకులు సినీ నేపథ్యగాయకుడు చంద్రతేజ, వినోద్‌బాబు, విజయలక్ష్మి శెట్టి, టివి.రావు, డాక్టర్ సంపత్‌కుమార్, డి.స్వర్ణలత, సుదర్శన్ అద్భుతంగా గానం చేశారు.

## మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసిన శ్రీగణేష్

కంటోన్మెంట్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజక వర్గం ఇంచార్జిగా నియమితులైన మర్రి రాజశేఖర్‌రెడ్డిని బోయిన్‌పల్లి బీఆర్ఎస్ నేత,ఎస్‌జిఎఫ్ చైర్మన్ ఎన్.శ్రీగణేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు.

**కంటోన్మెంట్ ఇంచార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసిన నర్సారెడ్డి**

మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జీ మర్రి రాజశేఖర్‌రెడ్డికి కంటోన్మెంట్ ఇంచార్జిగా అదనపు భాధ్యతలు అప్పగించడంతో నియోజక వర్గంలో బీఆర్ఎస్ మరింత బలపడుతుందని సికింద్రాబాద్ శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ వై.నర్సా రెడ్డి తెలిపారు. సౌజన్య కాలనీలో మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి ఆయన అభినందలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కాసి రెడ్డి, నరేందర్ రెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

## సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



టీటీఐ లో సీపీఆర్‌శిక్షణలో పాల్గొన్న ఏసిపి శంకర్‌రాజు

బేగంపేట ఏప్రిల్ 10, ప్రభాతవార్త : సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు.సోమవారం బేగంపేట టీటీఐలో ట్రాఫిక్ శిక్షణా సంస్థ బేగంపేట ,జీవీకె ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్, రీసెర్చి ఇనిసిట్యూట్ సహాయంతో సిబ్బందికి ఉల్లంఘించిన వారికి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు.ఈఎమ్ఆర్ఐ టీమ్ సతీష్(ఈఎమ్ఎల్‌సీ),ప్రణీత్ (ఈఎమ్‌టీ), నరేందర్(ప్రోగ్రావ్ మేనేజర్), రత్నం (ఈఎమ్ఈ),కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్) ఏఈడి వాడకం ప్రథమ చికిత్స, ఇతర ప్రాథమిక అత్యవసర నిర్వహణపై వారికి అవగాహన కల్పించారు. ఏసీపీ శంకర్‌రాజు మాట్లాడుతూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి నిబంధనలపై అవగాహన కల్పించారు.వారి సందేహాలను నివృత్తి చేసారు.పీపీటీ ప్రజెంటేషన్‌తో అవగాహన కల్పించడంతో పాటు ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు.

## మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్

బేగంపేట, ఏప్రిల్ 10,ప్రభాతవార్త : రంజాన్ పవిత్ర మాసంలో ముస్లీం సోదరులకోసం నిర్వహించిన ఇఫ్తార్ విందులో తెలంగాణా రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ పాల్గొన్నారు. గన్‌బజార్‌లోని కమ్యూనిటీ హాలులో నిర్వహించిన ఈ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మైనార్టీ సోదరులతో కలిసి ప్రార్దనలలో పాల్గొన్నారు. ఖర్జూరాలు,పండ్లను వారికి తినిపించారు.ఈ కార్యక్రమంలో షమీమ్,నాజర్,వహాబ్,ఫాసి,యూనస్, రఘు, మోని,బేగంపేట ఇన్స్‌పెక్టర్ పి.శ్రీనివాసరావు 1200మంది పాల్గొన్నారు.

**ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి**

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. జిల్లా నలు మూలల నుంచి తమ సమస్యలు నేరగా విన్నవించి పరిష్కరించుకోవడానికి దరఖాస్తు దారులు ఎంతో అశతో ప్రజావాణికి వస్తారని వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యమన్నారు.

## పోచమ్మ దేవాలయ పునర్ నిర్మాణానికి విరాళం అందించిన మాల సంఘం ప్రతినిధులు

కొహెడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న పోచమ్మ దేవాలయం పునర్ నిర్మాణం, త్వరలో నిర్వహించబోయే అమ్మవార విగ్రహ ప్రతిష్ట, శ్రీ లక్ష్మీ భూలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవానికి గ్రామ మాల సంఘం తమ వంతు విరాళంగా సోమవారం రూ. లక్ష పదహారు వేలు అందించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ భూలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి గ్రామ మాల సంఘం లక్ష 16 విరాళంగా అందించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి విఘ్నాలు, అటంకాలు కలగకుండా ప్రతి పనిలో జయం కలగాలని గ్రామం సుభిక్షగా ఉండాలని త్వరలోనే గ్రామంలో అత్యంత వైభవోపేతంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్గం తిరుపతి, గాజుల రవీందర్, ఈగ మల్లయ్య, ఇట్టవేని రేణుక కొమురయ్య, చిట్యాల లక్ష్మీశంకర్, బండారి నరేష్, మాల సంఘం ప్రతినిధులు పంగ అంజయ్య, పంగ మల్లికార్జున్,రాకం రాజయ్య, గద్దల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేదలకు కంటి వెలుగు ఒక వరం

నంగునూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ పేద ప్రజలకు ఒక వరం లాంటిదని ఎంపిపి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అప్పలయచెరువు గ్రామంలో ఏర్పాటు చసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకవాలనా న్నారు. మంత్రి హారీష్‌రావు వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గట్టు మల్లవ్వ,ఉప సర్పంచ్, నాయకులు గట్టు శ్రీనివాస్, వివోఏ అనురాధ, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కటుంబానికి అండగా ఉంటాం

తొగుట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లికి చెందిన వెల్దండి లక్ష్మీ మరణం చాలా బాధాకరమని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. సోమవారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, సర్పంచ్,ఎంపిటిసిలు మెట్టు వరలక్ష్మీ స్వామి, మాష్టి సుమలత ఉన్నారు.


**IN THE COURT OF THE PRL.DIST. JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI**
**I.A.No. 179 OF 2023 IN O.S.No. 27 of 2023**

**Between:-**
B.Gopal Reddy
**..Petitioner/ Plaintiff**
**And**
K.Vinod Sagar
**.. Respondant/Defendant**

To
K.Vinod Sagar, S/o. K.Ram Prasad, Aged about 35 years, Occ: Business, R/o. H.No.3-4-109, Lane No.1, Sai Chitra Nagar, Ramanthapur, Amberpet, Hyderabad
**... Respondant/Defendant**

Take notice that the above named Plaintiff filed the above Suit and I.A.against you for Specific Performance and the said I.A is posted to 24-04-2023 for your appearance. Hence you are hereby directed to appear either in person or through an Advocate on the said date i.e. 24-04-2023 at 10.30 a.m. before the above Court, failing which the matter will be decided basing on the documents available on record.

**(BY ORDER OF COURT)**
**Sd/- K.RAJA REDDY**
**A.V.SUJITH KUMAR**
Advocates
Counsel for the Plaintiff
401, Gayatri Towers,
Near Paradise Hotel,
Kothapet, Hyderabad.

**PUBLIC NOTICE**

**TO WHOMSOEVER IT MAY CONCERN,**
Please take notice that my client **Smt. PadmaVasavi,** W/o. Sri. PadmaRaghavender, R/o. B-1155, NGOs Colony, Vansthalipuram, Ranga Reddy Districthas lost heroriginal link document i.e., 03.07.1996 bearing document No. 3020/1996 pertaining to property covered by Plot bearing No.40, Block-B, admeasuring 240 Sq.Yards or equivalent to 200.66 Sq. Meters in Survey No. 953, situated at Koheda Village and Grampanchayat, Hayatnagar Revenue Mandal, Ranga Reddy District. The finder of the said document may kindly return the same to my client. The public is hereby informed that any pledge or mortgage based on the above said documents by unauthorized persons does not bind my client or the above mentioned property.

**A. SANJAY, Advocate,**
H.No.2-4-215, Road No.9A,
Snehapuri Colony, Nagole,
Hyderabad - 500 035.
**Cell :: 99660 88568**

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV MM, MEDCHAL MALKAJGIRI AT L.B.NAGAR**
**O.S.No. 159 OF 2023**

Between:
**Sara Sunitha & Others.**
**...Plaintiffs**
And
**1. All Conerned**
**2. M. Venkateshwarlu**
**...Defendants**

**NOTICE**

The Plaintiffs have filed a suit for Declaration to Declare the Plaintiffs are the Legal Heirs of Deceased @ Sara Kotaiah S/o Sara Sathaiah in respect of the open plot bearing No.522 admeasuring 200 Sq.yards, in Sy.No.154/B situated at Ghatkesar Village and Grampanchayat, Ghatkesar Mandal, Ranga Reddy District against the all concerned and another, if person/s having any objections for Declarating the Plaintiffs are the Legal Heirs of Deceased @ Sara Kotaiah S/o Sara Sathaiah, they shall appear in the above said Court 19.04.2023 at 10.30 a.m. and file objections in the above said case, failing which, the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
**Sd/- KOTHA JANARDHAN REDDY**
**Advocate**
7-290/1, KJR Residency,
Karmanghat, Shakthinagar,
Near TKR Kaman, Hyderabad-97.
**Cell No.98489 21383**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RED HILLS, AT HYDERABAD**
**ABR.CF.NO. 527 OF 2022**

**BETWEEN:-**
M/s. Margadarsi chit Fund Pvt.Ltd.,Tarnaka Branch, rep by its Foreman/Branch Manager.
**...Petitioner/Disputant**
**and**
Mr. G.Shiva Kumar and Others
**...Respondents/Opponents**

**Opponent No:01:** Mr.G.Shiva Kumar, S/o. G.Gandaiah DOB: 04.06.1985, W/as: Senior Guard (Goods), Emp.Code: 24211553935. O/o S M Bidar, S C Railway, Bidar, Karnataka-505401. R/o.H.No.: 5-99 (Old), 6-29 (New), Ankushapur, Ghatkesar, Medchal-Malkajgiri Dist -501301.
**Opponent No:02:** Mr.D.Balaiah, S/o. D.Achaiah, DOB: 20.07.1969, W/as: Guard (Goods), Emp;Code: 24203266461, O/o S M, S C Railway, Sanathnagar Railway Station, Hyderabad-500018., R/o. H.No: 3-12-312, Street No.13, Tarnaka, Hyderabad-500017.
**Opponent No:03:** Mr.M.Ilumylu, S/o. M.Venkataiah, DOB: 22.07.1974, W/as: Guard (Goods), Emp. Code: 2421E040040, O/o S M, S C Railway, Sanathnagar Railway Station, Hyderabad-500018. R/o. H.No.11-160/4, B J R Nagar, Opp: Thakasila School, Malkajgiri, Hyderabad-500047.
**Opponent No:04:** Mr. A.S.Joseph Arun, S/o. S. Arland, DOB: 16.02.1978, W/as: Points Man-A, Emp.Code: 24211551045, O/o S M, S C Railway, Lingampally Railway Station, Hyderabad-500019. R/o. H.No.12-5-74/A, Vijaypuri Colony, Opp: ST.ANN'S School, Tarnaka, Secunderabad-500017.
**Opponent No:05:** Mr.R.Satyanarayana, S/o. R.Anjaneyulu, DOB: 13.05.1981, W/as: Guard (Goods), Emp.Code: 2421E080765, O/o S M, S C Railway, Sanathnagar Railway Station, Hyderabad-500018. R/o. H.No.42-16/1, Anjayaiah Nagar, Near Last Bus Stop, Jagathgirigutta, Hyderabad-500037.
**Opponent No:06:** Mrs.G.Laxmi, W/o.G.Gandaiah, DOB: 01.01.1968, Occ: Pensioner, R/o. H.No.5-99 (Old), 6-29 (New), Ankushapur, Ghatkesar, Medchal Malkajgiri District-501301.
**Opponent No:07:** Mrs. M.Gayathri Devi, W/o. B.Pavan Kumar, DOB: 29.07.1978, W/as: Superindent, Emp.Code: 840, O/o Additional commissioner, G H M C, 3rd Floor, Tankbund, Hyderabad-500063. R/o. F.No.F4, Shiva Sai Arcade, Near Police Station, Malkajgiri, Hyderabad-500047.

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.12,66,172/- (Rupees Twelve Lakhs Sixty Six Thousand One Hundred Seventy Two Only) and the same is Posted to 26.04.2023 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator Red Hills at Hyderabad At 11.00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

**//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//**
**Sd/- FOREMAN/BRANCH MANAGER FOR DISPUTANT COMPANY.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RED HILLS, AT HYDERABAD**
**ABR.CF.NO. 528 OF 2022**

**BETWEEN:-**
M/s. Margadarsi chit Fund Pvt.Ltd.,Tarnaka Branch, rep by its Foreman/Branch Manager.
**...Petitioner/Disputant**
**and**
Mr. N.Suresh Babu and Others
**...Respondents/Opponents**

**Opponent No:01:** Mr.N.Suresh Babu, S/o. N.Nancharaiah, DOB: 05.06.1975, W/as: SGT, Spl.MPL.UP School, C G Palem, Bapatla, Guntur Dist. R/o. D.No.6-10-73/40, 20th WARD. Near R C College, Isukapalli, Repalle (Mandal), Guntur Dist-522265.
**Opponent No:02:** Mr. N.Nancharaiah Alias Franchis, S/o. N.Pothuraju, DOB: 12.01.1952, Occ: Property Holder, R/o # 6-10-73/40, 20th Ward, Isukapallem, Repalle, Guntur Dist-522265.
**Opponent No:03:** Mr. K.Samuel, S/o. K.James, DOB: 16.09.1978, W/as: secretary Correspondent, Joy English Medium School, Mantripalem, Nagaram (M), Guntur Dist. R/o. H.No.6-10-135/3, 19th Ward, Isukapalle, Repalle (Mandal), Guntur Dist-522265.
**Opponent No:04:** Mr.M.Sunil Kumar, S/o. M.Lazar, DOB: 21.07.1980, W/as: Jr.Asst, O/o Thasildar, Challapalli Mandal, Krishna Dist. R/o. H.No.61-18-6, Yarrabothulavari Veedi, Rama Lingeswar Nagar, Vijayawada Dist-500014.
**Opponent No:05:** Mr. A.Koteswara Rao, S/o. A.Adam, R/o. Guntur Dist-522265. (Since expired as per Lrs Opp.No.7 to 9).
**Opponent No:06:** Mr.K.Rama Krishna, S/o. K.Anjaneyulu, DOB: 11.07.1987, W/as: Engineer, Emp.Code: 43097, Bharat Forge Ltd., Sy.No.# 23/2, Gundal Pochampally, Medchal, Medchal-Malkajgiri Dist. R/o. H.No.6-141/2, Venelagadda, Guthbullapur, Near Bajaranga Hills, Hyderabad-500054.
**Opponent No:07:** Mrs.A.Suneetha, W/o Late A.Koteswara Rao, a/a 37 yrs, Occ:House Wife, R/o H.No.3-130, Allaparu, Agraharam (V), Sajja Vari Palem (Po), Nagaram (M), Guntur District-522262.
**Opponent No:08:** Master.A.Abhishek, S/o Late A.Koteswara Rao, a/a 16 yrs, Occ:Student, R/o H.NO.3-130, Allaparu, Agraharam (V), Sajja Vari Palem (Po),Nagaram (M), Guntur District-522262.
**Opponent No:09:** Kumari.A.Sandhya, D/o Late A.Koteswara Rao, a/a 14 yrs, Occ:Student, R/o H.No.3-130, Allaparu, Agraharam (V), Sajja Vari Palem (Po),Nagaram (M), Guntur District-522262,

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.42,595/- (Rupees Fouty Two Thousand Five Hundred and Ninety Five Only) and the same is Posted to 26.04.2023 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator Red Hills at Hyderabad At 11.00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

**//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//**
**Sd/- FOREMAN/BRANCH MANAGER FOR DISPUTANT COMPANY.**

## మండల కేంద్రంలో ప్రజావాణి

### తహసీల్దార్ భువనేశ్వర్



ఫిర్యాదులను పరిశీలిస్తున్న తహసీల్దార్ భువనేశ్వర్

**ధారుర్ ఏప్రిల్10,ప్రభాతవార్త :**
ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని తహసీల్దార్ పేర్కొన్నారు. ధారూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఫిర్యాదు అందినట్లు తహసీల్దార్ భువనేశ్వర్ తెలిపారు.

## విద్యావలంటీర్‌కు గౌరవ వేతనం అందజేత



విద్యావలంటీర్‌కు వేతనాన్ని అందజేస్తున్న సంగీత సిద్ధేశ్వర

**శంషాబాబాద్ ఏప్రిల్ 10,ప్రభాతవార్త :**
శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీర్‌గా పనిచేస్తున్న టీచర్‌కు జూలై నుంచి ఏప్రిల్ వరకు దాదాపుగా 10 నెలల జీతమును తన సొంత నిధులతో ఇవ్వడం జరిగింది. దాదాపు ఏడాదికాలంగా వాలంటీర్‌గా పనిచేస్తున్నప్పటికి ఆమెకు జీతం చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. పాఠశాలను సందర్శించిన ఎంపిటిసి సంగీత సిద్ధేశ్వరకు ఈ విషయం తెలపడంతో వెంటనే ఆమ సొంత డబ్బుల నుండి పది నెలల జీతాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ..సమాజంలో మంచిగా బతకాలంటే చదువు ప్రతి ఒక్కరికి అవసరమని చదువును మించిన ధనము లేదని, కత్తి పట్టుకుంటే ఎప్పుడైనా కష్టాలపాలు కాక తప్పదు అదే కలం పట్టుకుంటే కలెక్టర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. కావున దయచేసి యువత చదువు పట్ల ఆసక్తి చూపాలని పేద విద్యార్థులకు సహాయం చేయడం పూర్వజన్మ సుకృతం అని చెప్పారు. విద్యార్థులందరూ చక్కగా చదివి ప్రయోజకులుగా తయారు కావాలని అన్నారు. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ టీచర్ అనుష, స్రవంతి దాతలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీశైలం, వీరాచారి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి గ్రామపెద్దలు అగిరెడ్డి, లక్ష్మయ్య, విక్రమ్, రాఘవేందర్, హనుమంతు, పాల్గొన్నారు.

## మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం కృషి



గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న వైద్యాధికారులు

**కుల్కచర్ల ఏప్రిల్ 10,ప్రభాతవార్త :**
మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రవేశ పెట్టిందని మండల వైద్యాధికారిణి డాక్టర్ మాధురి, వాజిహుద్దీన్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెల్లాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురుకి, కుస్మసముద్రం గ్రామానికి చెందిన ఒకరికి గర్భిణలకు కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణి స్త్రీలలో వచ్చే రక్తహీనతను అరికట్టడానికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం ద్వార అందించే న్యూట్రిషన్ కిట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కిట్‌లో 7రకాల వస్తువులతో కూడిన బ్యాగ్ ఇవ్వడం జరుగుతుందని ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్‌ను పోషక ఆమరం ద్వార అందించి రక్త హీనతను తగ్గించడం హిమోగ్లోబిన్ శాతం పెంచడం ఈ కిట్ లక్ష్యమని ఈ కిట్ మార్కెట్ విలువ 1962 రూపాయలు ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా ఉవ్వబడతాయని తెలిపారు. మొదటి కిట్‌ను 14 వారాల నుండి 27 వారాలు ఉన్న వారికి పిహెచ్‌సిలోనే ఇవ్వడం జరుగుతుందని 28 వారాల నుండి 34 వారాల వరకు సిహెచ్‌సి పరిగిలో ఇస్తారని వారు తెలిపారు. మంగళవారం కుల్కచర్ల, బండవెల్కిచర్ల, తిర్మలాపూర్, ముజాహిద్‌పూర్ గ్రామ ఆరోగ్య ఉప కేంద్రాలకు చెందిన 41 మంది గర్భిణి స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, యాదమ్మ, ఏఎన్ఎమ్ సుజాత, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు

**కుల్కచర్ల ఏప్రిల్ 10,ప్రభాతవార్త :**
ప్రజలు ముఖ్యంగా యువత దాదాసాహెబ్ అంబుద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సబ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకునిదళిత మోర్చా వికారాబాద్ జిల్లా ప్రదాన కార్యదర్శి సంఘెం శ్రీనివాస్ ఆద్వర్యంలో కుల్కచర్ల గ్రామ పంచాయతి పారిశుద్ధ కార్మికులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనంలో అస్పృశ్యత కారణంగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని అంటరానితం నివారణకు ఎంతో కృషి చేశారని హిందూ సమాజంపై ఆయనకు ఎనలేని అభిమానం ఉండేదని ఆయన గుర్తు చేశారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని న్యాయవాదిగా ఆర్థిక రాజకీయ వేత్తగా సామాజిక సంస్కర్తగా దళితుల పట్ల సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ వారి హక్కులు సాదించుకునేలా చైతన్యపరిచాడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టి అద్యక్షుడు గాదెమహిపాల్ ముదిరాజ్, ప్రదాన కార్యదర్శి హన్మంతు, మాజి ఎంపిటిసి వార్వాల అంజిలయ్య, ఒబిసి మోర్చా మండల అద్యక్షుడు గుడల వెంకటేష్, మండల కార్యదర్శి పంతుల శివ, వార్డు సబ్యుడు కాటన్‌పల్లి మహిపాల్, చాపలగూడెం బూత్ అద్యక్షుడు కుమ్మరి గోపాల్, చంద్రమౌళి, సోషల్ మీడియా బైరం నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

## దళితులపై దాడి చేసిన బిఆర్ఎస్ నాయకులపై పిడి యాక్టు నమోదు చేయాలి

### - గారె వెంకటేశం మాదిగ డిమాండ్

**పూడూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**
కబ్జాలకు పాల్పడుతూ దళితులపై దాడి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులపై ఎస్‌సి. ఎస్‌టి కేసుతోపాటు పిడి యాక్టు నమోదుచేసి అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షుడు గారె వెంకటేశం మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం పూడూరు మండలం పరిధిలోని గొంగుపల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో మాదిగ పరిరక్షణ సమితి నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని చెన్‌గోముల్ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 346, 346బై 1,లో (4.00) ఎకరాల విస్తీర్ణపు భూమిని అదే గ్రామానికి చెందిన నవీన్‌కుమార్ అనే దళిత యువకుడు గడీల శ్రీనివాస్‌వద్ద కొనుగోలు చేసి ఇటీవల భూమిని చదును చేసేందకు వెళ్లారని వివరించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి అజీమొద్దీన్ అనుచరులు అక్కడికి చేరుకొని ఈ భూమి మాది. ఇక్కడ మీరెందుకు చదును చేస్తున్నారని నవీన్‌కుమార్‌ను ప్రశ్నించి, కులం పేరుతో దూషిస్తూ, రాడ్లతో దాడిచేసి ట్రాక్టర్ ఎక్కించేందుకు యత్నించగా పారిపోవడం వల్ల ప్రాణాలు కాపాడుకోవడం జరిగిందని తెలిపారు. అయితే అక్కడేఉన్న నవీన్ మోటారుసైకిల్‌పై పెట్రోలు పోసితగులబెట్టారని వివరించారు. భూమి పాస్‌బుక్కతోపాటు ఒర్జినల్ పత్రాలు పట్టాదారువద్ద ఉండగా, సాదా పత్రాలను సృష్టించి భూకబ్జాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేవలం అధికార పార్టీ అండతో చెన్‌గోముల్ గ్రామంలో దళితులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నవీన్‌కుమార్‌కు ప్రాణరక్షణ కావాలని, లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై పరిగి డిఎస్‌పికి పిర్యాదు చేయగా, సానుకూలత వ్యక్తం చేసినట్లు వివరించారు. అనంతరం బాదితుడు నవీన్‌కుమార్ మాట్లాడుతూ తనపై దౌర్జన్యం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులతో ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి అధికార ప్రతినిధి ఇంజం సాంబయ్య, సోషల్ మీడియా ఇంచార్జి నర్సింగ్‌రావు, నాయకులు నర్సింహ్మా, గ్రామస్తులు మల్లేష్, రమేష్, రాజు పాల్గొన్నారు.



పూడూరు మండలం గొంగుపల్లి ఫాం హౌస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మాదిగ పరిరక్షణ సమితీ వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశం మాదిగ, తదితరులు

## సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో షాద్‌నగర్ విద్యార్థుల ప్రతిభ

### - గెలుపొందిన విద్యార్థులను అభినందించిన సీఐ నవీన్‌కుమార్




గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న సీఐ నవీన్‌కుమార్

**షాద్‌నగర్, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త) :**
సౌత ఇండియా కరాటే ఛాంపియన్ షిప్‌లో షాద్‌నగర్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ గెలుపొందారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ కన్వెన్షన్ హాల్లో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో షాద్‌నగర్ విద్యార్థులు అదరగొట్టారు. ముఖ్యంగా అండర్ 8 విభాగంలో పి.అక్షిత ప్రథమ స్థానంలో నిలబడి గోల్డ్ మెడల్ సాధించింది.. రెండో స్థానంలో హరిప్రియ సిల్వర్ మెడల్, మూడో స్థానంలో సాయిదీప్తి బ్రౌన్ మెడల్స్ సాధించారు. అదేవిధంగా అండర్ 8 బాలుర విభాగంలో పార్థు మొదటి స్థానంలో నిలబడి గోల్డ్ మెడల్స్ సాధించారు. అండర్ 12విభాగంలో పి.మౌనిక రెండవ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించింది. దీంతో మెడల్స్ సాధించిన విద్యార్థులను సోమవారం ఉదయం షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ నవీన్‌కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ చెన్నయ్యను సీఐ శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువులతో పాటు క్రీడారంగంలో రాణిస్తుండటం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇదేవిధంగా ముస్ముందు మరిన్ని మెడల్స్ సాధించాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా కరాటే మాస్టర్ చెన్నయ్య మాట్లాడుతూ... తమ విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు అభినందనలు తెలిపిన సీఐ నవీన్‌కుమార్‌కు, పోలీస్‌స్టేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి ప్రభుత్వ హయాంలోనే ఓబీసీలకు గుర్తింపు

### - మండల బిజెపి అధ్యక్షుడు ప్రవీణ్‌రావు

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**
మునుపెన్నడూ లేని విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓబీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పలు సంక్షేమ పథకాలు అందిస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా పిలుపు మేరకు పల్లెకు పల్లెకు ఓబీసీ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో సోమవారం పర్యటించారు. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కొలిచేలిమె సత్యనారాయణ ఆధ్వర్యంలో గత 9 సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల బీజేపీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు పాల్గొని కేంద్రంలోని బీజేపీ చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. గత ప్రభుత్వాల కంటే కేంద్ర ప్రభుత్వంలో ఓబీసీలకు చెందిన 27 మందికి మంత్రి పదవులు ఇచ్చినట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత కల్పించారని అన్నారు. ఉన్నత విద్య చదువుకునే బడుగు బలహీన వర్గాలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. బాలింతలకు, పసిపిల్లలకు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా పౌష్టికారహారం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు వేమారెడ్డి, నాయకులు పూస వెంకటేశ్, రాజా రామోజీ, బాలు యాదవ్, పెద్దోళ్ల సాయిలు, వెంకటేశ్, రాజశేఖర్, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.



అవుశాపూర్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావు తదితరులు.

## వికసించిన బ్రహ్మకమలం పుష్పం



పూజలు చేస్తున్న స్థానికులు.

**షాద్‌నగర్, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త) :**
ఉత్తరాఖండ్ వంటి శీతల ప్రాంతాల్లో, హిమాలయాల్లో మాత్రమే వికసించే అరుదైన బ్రహ్మకమలం పుష్పం షాద్‌నగర్ పట్టణంలో వికసించింది. షాద్‌నగర్ పట్టణంలోని భగీరథ కాలనీకి చెందిన మానపాటి ప్రదీప్ కుమార్ ఇంట్లో ఆదివారం రాత్రి 11.45 గంటల సమయంలో ఈ బ్రహ్మకమలం పుష్పాలు వికసించాయి. బ్రహ్మకమలం వికసించిన ప్రాంతమంతా సువాసన వెదజల్లింది. నాలుగు సంవత్సరాల క్రితం నాటిన బ్రహ్మకలం మొక్క ఇప్పటికీ మూడు సార్లు వికసించిందని యాజమాని మానపాటి ప్రదీప్‌కుమార్ తెలిపారు. పరమ పవిత్రమైన పుష్పాలు వికసించడంతో ఇంటి యాజమానితో పాటు కాలనీ వాసులు సహితం ఆ ప్రత్యేక పూజలు చేశారు. హిందూ పురాణాల ప్రకారం వికసించిన బ్రహ్మకమలం పై బ్రహ్మదేవుడు ఆసీనుడై ఉంటారని వేదపండితులు చెబుతారు. అలాంటి బ్రహ్మకమలం మాములుగా అయితే హిమాలయాల్లో విరివిగా ఉంటాయని, మన ప్రాంతాల్లో చాలా అరుదుగా ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు. హైందవ పురాణాల్లో ఈ పుష్పానికి చాలా విశిష్టతలు ఉంటాయని, పరమశివుడిన్ని బ్రహ్మకమలం పుష్పాలతో పూజిస్తే అనుకున్న కోరికలు తీరుతాయని పలువురు భక్తులు తెలుపుతున్నారు. సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే వికసించే ఈ అరుదైన పుష్పాలు కొన్ని గంటలు మాత్రమే వికసించి ఉంటాయి. దీంతో వికసించిన బ్రహ్మకమలం పుష్పాలను చూడటానికి చాలా మంది కాలనీ వాసులు యాజమాని ప్రదీప్ ఇంటికి తరలి వెళుతున్నారు.

## మంబాపూర్‌లోని దేవాలయ భూముల కౌలు వేలం

**పెద్దేముల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ పరిధిలోని మారుతి దేవాలయం, గోపాలక్రిష్ణ దేవాలయ భూములను కౌలు వేసుకునుటకు ఈ నెల 12న బుదవారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు ఈఓ ప్రవీన్‌కుమార్ తెలిపారు. ఆసక్తి గలవారు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

## నూతన కమిటీపై అభ్యంతరం



ఆలయంలో సమావేశమై వ్యతిరేక తీర్మానపత్రాన్ని ప్రదర్శిస్తున్న కులపెద్దలు

**ఆమనగల్లు, ఏప్రిల్10, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని శ్రీ చెన్నకేశవ దేవస్థాన కమిటీకి ఆదివారం ఎన్నుకున్న నూతన కమిటీపై కులసంఘం పెద్దలు తలారి రామలింగయ్య, లండం నర్సింహ్మలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కుల పెద్దలు, సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు సమాచారం లేకుండా నూతన కమిటీని ఎన్నుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. సోమవారం రామలింగయ్య, లండం నర్సింహ్మల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం వద్ద పలువురు కులస్థులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు నూతన కమిటీ ఎన్నికపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ తీర్మానం చేశారు.

## రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది



కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసిన షాబాద్ పోలీసులు

**షాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ఆరాచక పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌లో నిర్బందించారు. ఎందుకు అరెస్టు చేశారో చెప్పకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడంపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి తమకు ఎలాంటి ఆందోళనలు, ముట్టడిలు, నిరసనల కార్యక్రమాల కోసం పిలుపు లేకున్నా పోలీసులు అరెస్టు చేసి నిర్బందించడం ఎంతవరకు సబబు అన్నారు. రాష్ట్రంలో రజాకారుల పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాల్సిన పోలీసులే, విఘాతం కల్పిస్తూ ప్రభుత్వానికి వంత పాడుతూ, సామాన్యులను ఇబ్బందుల గురిచేస్తున్నారన్నారు. అనుమానంతో భయంతో, లేనిది ఊహించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డట్టేనన్నారు. ఇప్పటికైనా పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వేధించడం మానుకుని ప్రజాస్వామ్యబద్ధంగా మసులుకోవాలన్నారు. చట్టాన్ని గౌరవిస్తున్నందున తాము శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్నామని లేకుంటే మరో విధంగా జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల ఆశోక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లేష్, పార్టీ నాయకులు గౌరీశ్వర్, మల్లేష్‌ముదిరాజ్, మహ్మద్ ఖుదూస్, బేగరి శేఖర్, చాగంటి శ్రీనివాస్, ఆంజనేయులు, సాయిరెడ్డి, బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

## రావులపల్లిలో భూలక్ష్మమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, ఏప్రిల్ 10ప్రభాతవార్త**
కొడంగల్ మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో భూలక్ష్మమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం గ్రామంలోని భూలక్ష్మమ్మ జాతర సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు ఆలయ కమిటీ గ్రామ యూత్ కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. సోమవారం రాత్రి జరిగే జాతరలో జరిగే అమ్మవారి రథోత్సవం కార్యక్రమం భక్తుల కొలాహలం మద్య వైభవంగా కొనసాగనుందని ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్ యాదవ్, దౌల్తాబాద్ ఎంపిపి పటేల్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నందిగామలో గులాభీ గుభాళింపు

### -బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి,కాంగ్రెస్ నాయకులు



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకుల దృశ్యం

**నందిగామ ఏప్రిల్10,ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నందిగామలో బలమైన శక్తిగా ఉన్న కాంగ్రెస్ కంచుకోటకు బీటలు వారాయి. బీఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి – సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన సుమారు 70 మందికి పైగా నాయకులు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సమక్షంలో పార్టీలో చెరారు. జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సాగిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల సీనియర్ నేతలు గులాభీ కండవాలు వేసుకొని గులాభీ గూటికి చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో నందిగామ మాజీ ఉప సర్పంచ్ చించోటి కృష్ణా గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు ఉమ్మెంతాల స్వామి, గడ్డమీది యాదయ్య, టైలర్ కృష్ణ, ఉమ్మెంతాల ప్రవీణ్, ఉమ్మెంతాల రమేష్, బిజెపి పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు గడ్డమీది శ్రీనివాస్, తాళ్లగూడకు చెందిన ఉప సర్పంచ్ జంగయ్యతో పాటు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో ఆయా పార్టీల నుండి భారీ ఎత్తున తరలిరావడంతో మండలంలో బీఆర్ఎస్ బలమైన శక్తిగా మారిందనడంలో అతిశయోక్తి లేదు

## గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి



**తలకొండపల్లి ఏప్రిల్10,ప్రభాతవార్త :**
క్రీడాలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండ్రాలో ప్రీమియర్ లీగ్ నిర్వహించారు. సోమవారం గెలుపొందిన జట్టుకు బహుమతి ప్రధానోత్సవానికి సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి హాజరై మొదటి బహుమతిగా రూ.15 వేలు, రెండవ బహుమతిగా 10వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా యువత క్రీడారంగంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు సోమలింగం నాయక్, వార్డు మెంబర్ శీను నాయక్, గోపి, యువజన సంఘం అధ్యక్షుడు శ్రీను, పాండు రూప్ సింగ్, తిరుపతి వెంకటేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### -నూతన అధ్యక్షురాలు దేవి కిషన్ నాయక్



సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులతో నూతన అధ్యక్షురాలు దేవి కిషన్‌నాయక్

**కుల్కచర్ల ఏప్రిల్ 10,ప్రభాతవార్త :**
సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కెజిబివి ప్రత్యేక అదికారిణి దేవి కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ మందిరంలో కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగ జేఏసి అద్యక్షురాలిగా కేజిబివిప్రత్యేక అధికారిని దేవి కిషన్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ద్రాన కార్యదర్శిగా పి.లక్ష్మయ్య, సమన్వయ కార్యకర్తగా ఎమ్. కృష్ణయ్య, ప్రచార కార్యదర్శిగా చెన్న కేశవులు, ఉపాధ్యక్షురాలిగా సువర్ణ, ముఖ్య సలహాదారుడుగా జి.రాములును ఏకగ్రావగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఎ ఉద్యోగులు ఊరడి మహిపాల్, గాంగ్యనాయక్, రమేష్ పాల్గొన్నారు.

## కందనెల్లితండా పంచాయతీ కార్యదర్శిని తొలగించాలి

### -ఏఐటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ నాయక్



ఎంపిడిఓకు పిర్యాదు చేస్తున్న ఆనంద్‌నాయక్

**పెద్దేముల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**
విధులు సక్రమంగా నిర్వహించని కందనెల్లితాండా పంచాయతీ కార్యదర్శిని తొలగించాలని ఏఐటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌నాయక్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా వాటర్ ట్యాంక్ శుభ్రము చేయడంలేదని, దీంతో గ్రామస్థులు వివిధ రోగాల బారిన పడుతున్నారని అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉన్న పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలకు అవసరం ఉన్న పనిని చేయకుండా తనకు నచ్చిన పనులను చేస్తున్నారని అన్నారు. కమ్యునిటి హాల్ ఎదురుగా ఉన్న బొరింగ్ చెడిపోయి రెండు నెలలైన రిపేరు చేయడంలేదని అన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు ప్రజలకు తెలియకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని, అందుకు గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకొని ఇక్కడ నుంచి తొలగించాలని అన్నారు. ఈ మేరకు యంపిడిఓ లక్ష్మప్పకు సోమవారం పిర్యాదు చేశారు.

## స్వచ్ఛ గ్రామాల ఏర్పాటుకు శిక్షణ

**మేడ్చల్, ఏప్రిల్ 10. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛ గ్రామాల ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా శిబిరం నిర్వహించారు. స్వచ్ఛ గ్రామ పంచాయతీ మిషన్ ఫేజ్ 2 లో గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేదం, తడి చెత్త, పొడి చెత్త, మురుగు నీరు, భూగర్భజలాల నిర్వహణ వంటి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, ఇంచార్జ్ ఎంపీవో ఉమాదేవి, మండల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఏపిఎం తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు